పేరుకే ఆర్‌టిసి డిపో

-కాలం చెల్లిన బస్సులు.. సిబ్బంది కొరత - పాలకుల నిర్లక్ష్యం.. ప్రయాణికులకు శాపం
- పత్తికొండ డిపో సమస్యలు తీరేనా..?

ప్రజాశక్తి- పత్తికొండ

'మేడిపండు చూడ మేలిమై ఉండును... పొట్ట విప్పి చూడు పురుగులుండు' వేమన పద్యంలో చెప్పిన విధంగా పత్తికొండ ఆర్‌టిసి డిపో పరిస్థితి ఉంది. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల నిర్లక్ష్యంతో డిపోలో ఉద్యోగస్తులు, కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు...

ఈ నేపథ్యంలో ప్రజాశక్తి ప్రత్యేక కథనం....రాష్ట్ర ప్రభుత్వం ప్రయాణికులను దృష్టిలో ఉంచుకొని 1999 అప్పటి టిడిపి ఎమ్మెల్యే ఎస్‌వి సుబ్బారెడ్డి నేతృత్వంలో టిడిపి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 50 బస్సులను కేటాయించి 45 సర్వీసులతో పత్తికొండ డిపోను ప్రారంభించారు. గత కొంతకాలానికి నష్టాలు, వివిధ కారణాలు చూపుతూ 2006 డిసెంబర్ 31న ఆర్‌టిసి డిపో మూత పడింది. 2014 ఎన్నికల ప్రచారంలో భాగంగా టిడిపి పత్తికొండ అభ్యర్థి కెఇ కృష్ణమూర్తి ప్రజలకు ఇచ్చిన వాగ్దానంలో భాగంగా డిప్యూటీ సిఎంగా 2016 ఏప్రిల్ 23న 26 బస్సుల కేటాయించి 25 సర్వీసులు నడుపుతూ పత్తికొండ ఆర్‌టిసి డిపోను తిరిగి ప్రారంభించారు.

అర్థాంతరంగా సర్వీసులు నిలువుదల

2020 సంవత్సరంలో పత్తికొండ డిపో నుండి శ్రీశైలంకు సర్వీస్ నడిచేది. బస్సుకు కలెక్షన్ వస్తున్న రెండు నెలల వ్యవధిలోనే సిబ్బంది కొరత సాకు చూపుతూ ఆ సర్వీస్‌ను రద్దుచేసి ఆదోని డిపోకు కేటాయించారు. పత్తికొండ నుండి బెంగళూరు సర్వీస్ నడుపుతున్నప్పుడు అత్యధిక కలెక్షన్ వస్తున్న నష్టాల కారణంతో ఆ సర్వీసును రద్దుచేసి ఎమ్మిగనూరు డిపోకు కేటాయించారు. పత్తికొండ నుండి విజయవాడ సర్వీస్ నడుపుతున్నప్పుడు అత్యధిక కలెక్షన్ వస్తున్నప్పటికీ బస్సులు లేవని సాకుతో కర్నూల్ డిపో - 1 కేటాయించారు. పత్తికొండ ప్రయాణికులు విజయవాడ, శ్రీశైలం, బెంగళూరు రాకపోకలు సాగిస్తున్నారు. బస్సులు లేకపోవడంతో అష్ట కష్టాల పడుతూ సుదూర ప్రాంతాలకు వెళ్తున్నారు.

పత్తికొండ డిపోలో కాలం చెల్లిన బస్సులు

పత్తికొండలో 26 బస్సులు ఉండగా 26 సర్వీసులు నడుపుతున్నారు. 2 అద్దె బస్సులు ఉన్నాయి. పత్తికొండ నుండి గుంటకల్, ఆదోని, కర్నూలు, ఎమ్మిగనూరు , హైదరాబాద్ సుదూర ప్రాంతాలకు సర్వీసులు నడుస్తున్నాయి. జిలబుడగల, బంటుపల్లి ,పులికొండ, ముక్కెళ్ల, నునసరాళ్ళ గ్రామాల మీదుగా సర్వీసులు నడుస్తున్నాయి.

డిపోలో వేధిస్తున్న సిబ్బంది కొరత

ఆర్టీసీ డ్రైవర్లు 49 మందికి గాను 35 ఉన్నారు. కండక్టర్లు 38 గాను 28 మంది ఉన్నారు. గ్యారేజ్ లో 29 మందికి గాని 23 మంది ఉన్నారు. సిబ్బంది కొరత ఉండడంతో ఉన్నతాధికారులు ఉన్న సిబ్బందికి అదనపు బాధ్యతలు అప్పగించారని ఉద్యోగస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీతం తక్కువ ,పని భారం ఎక్కువ కావడంతో అనారోగ్యాలకు గురవుతున్నామని ఆందోళన చెందుతున్నారు.

బస్సులు లేక ప్రయాణికులు, ఉద్యోగులు, విద్యార్థుల తిప్పలు

గత నాలుగేళ్ల కిందట పత్తికొండ ,తుగ్గలి, మద్దికేర ,కృష్ణగిరి, వెల్దుర్తి ,దేవనకొండ, ఆస్పరి, ఆలూరు, చిప్పగిరి ,హాలహర్వి మండలాలను కలుపుకొని పత్తికొండను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేశారు. డివిజన్ కేంద్రానికి వివిధ మండలాలకు బస్సు రవాణా సౌకర్యం లేకపోవడంతో ఉద్యోగస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్‌డిఓ,డిఎస్‌పి వివిధ హోదాలలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు పత్తికొండలో ఏర్పాటు చేశారు. వివిధ మండలాల నుండి ఉద్యోగస్తులు రాకపోకలు సాగిస్తున్నారు. ఉద్యోగస్తులు ,ప్రజలు పడరాని పాట్లు పడుతూ ప్రయాణం కొనసాగుతుందని చెబుతున్నారు. ముఖ్యంగా ఆర్‌డిఓ కార్యాలయంలో విధులు నిర్వర్తించడానికి ప్రభుత్వ ఉద్యోగస్తులు నిరాకరిస్తున్నారు. సాయంకాలం వేళల్లో విధులు నిర్వర్తించి ఇంటికి వెళ్లడానికి బస్సు సౌకర్యం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

డిపో కు బస్సులు కేటాయించాలి...

- సిపిఎం మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి

పత్తికొండ ఆర్‌టిసి డిపో కు పూర్తిస్థాయిలో బస్సులు కేటాయించాలి. పత్తికొండ డివిజన్ కేంద్రం నుండి ప్రతి మండలానికి ఎక్స్‌ప్రెస్, డీలక్స్ ,సూపర్ లగ్జరీ, పల్లె వెలుగు బస్సులను తక్షణమే ఏర్పాటు చేయాలి. ప్రభుత్వానికి ఆదాయం వస్తున్నా బస్సులు కేటాయించుకోవడం దుర్మార్గం. జిల్లా యంత్రాంగం ప్రయాణికులను దృష్టిలో ఉంచుకొని పూర్తిస్థాయిలో సదుపాయాలు కల్పించాలి. లేనిపక్షంలో ప్రజాసంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

బస్సుల్లేక ప్రయాణం కష్టతరం

- ప్రయాణికుడు విఠల్, ఆలూరు మండలం

ఆలూరు నుండి పత్తికొండకు వెళ్లాలంటే ప్రయాణం కష్టతరంగా ఉంది. పత్తికొండలో ఆర్‌డిఓ, డిఎస్‌పి వివిధ ప్రభుత్వ కార్యాలయాల కార్యకలాపాల కోసం వెళ్లాలంటే నానా అవస్థలు, ఇబ్బందులు పడుతున్నాం. కనీసం 30 నిమిషాలకు ఒక బస్సు ఏర్పాటు చేయాలి.

మాట్లాడుతున్న కాంతి లాల్ దండే

భూమిని, పర్యావరణాన్ని కాపాడుకుందాం

- ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేదిద్దాం
- స్పెషలాఫీసర్ కాంతిలాల్ దండే, కలెక్టర్ రంజిత్ బాషా పిలుపు

ప్రజాశక్తి-కోడుమూరు రూరల్

ప్లాస్టిక్ నుండి భూమిని, పర్యావరణాన్ని కాపాడుకుందామని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధిద్దామని జిల్లా ఇన్‌ఛార్జి ఆఫీసర్ రవాణా, రోడ్లు భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే పిలుపునిచ్చారు. శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కోడుమూరు మండల కేంద్రంలో అంపయ్య సర్కిల్ నుండి ఎంపిడిఒ కార్యాలయం వరకు నిర్వహించిన 'ప్లాస్టిక్ కాలుష్యమునకు అంతం' ర్యాలీ కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి ఆఫీసర్, రవాణా, రోడ్లు భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పాల్గొన్నారు. అనంతరం ఎంపిడిఒ కార్యాలయం ప్రాంగణంలో మొక్కలు నాటి, అక్కడే ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు. ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ రోజు 'ప్లాస్టిక్ కాలుష్యానికి అంతం' అనే థీమ్‌తో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే విధంగా ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. స్వర్ణ ఆంధ్ర అంటే బంగారు ఆంధ్ర ప్రదేశ్ అని ఆ దిశగా మన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకుంటూ, అంతే పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు. మన తాతలు, పెద్దలు పర్యావరణాన్ని కాపాడి, మంచి గాలిని, మంచి నీటిని మనకు ఇచ్చినప్పుడు మనమందరం కూడా అదే బాధ్యతను తీసుకుని మన భావితరాలకు కూడా అలాంటి సదుపాయాన్ని, అలాంటి జీవన ప్రమాణాలను ఇవ్వడం మన బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ భూమిని కాపాడుకుందాం, పర్యావరణాన్ని కాపాడుదాం ప్లాస్టిక్ నిషేధిద్దామన్నారు. ప్లాస్టిక్ ను రెడ్యూస్, రీసైకిల్, రీ యూజ్ తో పాటు రెఫ్యూజ్ (తిరస్కరించే) పరిస్థితి రావాలన్నారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా బయో డిగ్రేడబుల్‌ప్లాస్టిక్ తయారు చేసిన వారిని ప్రిన్సిపల్ సెక్రెటరీ అభినందించారు. ఇలాంటి వాటిని ప్రోత్సహించాలన్నారు. కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ జనవరి నుండి దాదాపుగా 7 నెలలుగా ప్రతి మూడవ శనివారాన్ని స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమం పేరిట వివిధ రకాల కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా చేస్తున్నామన్నారు. ఒక్కో నెల ఒక్కో థీమ్ తో కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మన జిల్లా ప్రతిసారి టాప్ టెన్ లో ఉంటోందన్నారు. ఈ నెలలో'ప్లాస్టిక్ కాలుష్యానికి అంతం'అనేథీమ్‌తో ముందుకెళ్తున్నామన్నారు. జూన్ నెలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకున్నామని, అపుడు కూడా ఇదే థీమ్ తీసుకోవడం జరిగిందన్నారు.. ప్రపంచవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా ప్లాస్టిక్ కు వ్యతిరేకంగా ఇన్ని కార్యక్రమాలు చేస్తున్నారు అంటే ప్లాస్టిక్ వల్ల మానవాళికి ముప్పు ఉందని అర్థం చేసుకోవాలన్నారు. ఖాళీ చేతులతో మార్కెట్‌కు వెళ్లి ఒక ప్లాస్టిక్ కవర్‌లో కూరగాయలు, మాంసం, తదితర వస్తువులను తెచ్చి, వాటిని బయట పడవేయడం వల్ల ప్లాస్టిక్ భూమి, సముద్రం లోకి చేరి కాలుష్యం జరుగుతోందన్నారు. ప్లాస్టిక్ 300 యేళ్లఉంటుందని, భూమిలో పొరలు పొరలుగా నిక్షిప్తం కావడం వల్ల వర్షపు నీరు భూమిలో ఇంకిపోకుండా భూగర్భ జలాల పెంపనకు తీవ్ర అవరోధంగా పరిణమించిందన్నారు. సముద్రంలో పడవేయడం వల్ల అక్కడ ఉన్న జీవరాశులు ప్లాస్టిక్‌ను తింటున్నాయని, చేపల్లాంటి సీఫుడ్స్‌ను మనం తినడం వల్ల కాన్సర్ లాంటి రోగాల బారిన పడుతున్నామన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు , ఎన్‌జిఒలు అందరూ ఒక ఉద్యమం లాగా తీసుకొని ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ పిలుపు ఇచ్చారు. కర్నూలు ఆర్‌డిఓ సందీప్ కుమార్, జిల్లా పరిషత్ సిఇఒ నాసర రెడ్డి ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞను ప్రజలతో చేయించారు. జిల్లా ఇన్చార్జి ఆఫీసర్ , రవాణా, రోడ్లు భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కలెక్టర్ క్లాప్ మిత్రలకు సన్మానం చేశారు. డిపిఒ భాస్కర్, కోడుమూరు తహశీల్దార్ నాగరాజు, ఎంపిడిఒ రాముడు తదితరులు పాల్గొన్నారు.



క్లాప్‌మిత్రలను సన్మానిస్తున్న స్పెషల్‌ఆఫీసన్, కలెక్టర్, అధికారులు

ఆవేదనలో అన్నదాతలు,,!

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

మే నెలలో జోరుగా వర్షాలు కురవడంతో రైతులు పంట పొలాలను దుక్కి దున్ని సాగు సన్నద్ధం అయ్యారు. జూన్ మొదటి వారంలో వర్షాలు కురవడంతో పత్తి, టమోటా, వేరుశనగ, కంది ,ఆముదం, కొర్ర, సజ్జ ఉల్లి తదితర పంటలను రైతు సాగు చేశారు. గడిచిన 45 రోజులలో చినుకు జాడ లేకపోవడంతో వేసిన పంటలు ఎండిపోవడంతో రైతుల కన్నీరు మున్నీరు అవుతున్నారు. ఒక ఎకరా పంట సాగు చేయడానికి రూ.20 నుండి రూ.30 వేల పెట్టుబడి పెట్టామని రైతులు చెబుతున్నారు. మరో 10 రోజుల్లో వర్షం కురవకపోతే తీవ్రంగా నష్టపోతామని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు పంట పొలాల్లో సందర్శించి సూచనలు సలహాలు ఇవ్వాలని పలువురు రైతులు కోరుతున్నారు.

మిర్చి రైతుకు నష్టాల ఘాటు : ప్రస్తుతం పంట సాగు చేసి రెండు నెలలు అవుతుంది. ఇప్పటికే ఎకరాకు పెట్టుబడి లక్ష రూపాయల వరకు అయిందని రైతులు చెబుతున్నారు. కౌలు రైతులకు పెట్టుబడి లక్ష రూపాయలతో పాటు ముందు గుత్త రూ. 40 వేలు చెల్లించారు. ప్రస్తుత వాతావరణ మార్పుల వలన మండలంలోని కొన్ని గ్రామాలలో మిరప పంటకు బింగి తెగులు, వైరస్ తెగులు సోకాయి. ఈ తెగుళ్ల కారణంగా మిరప చెట్లకు పూత, కాయలు పట్టడం లేదు. తెగుళ్ల నివారణకు అనేక రకాల రసాయన మందులను వేల రూపాయలు ఖర్చు పెట్టి పిచికారి చేశారు. ఎలాంటి ఫలితం కానరాకపోవడంతో కొన్ని ప్రాంతాల్లో మిరప పంటను ట్రాక్టర్లతో దున్నేశారు. ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న సాగు చేశారు. మరి కొందరు రైతులు మిరప పంటను దున్నివేయడానికి మనసు రాక తెగుళ్ల నివారణకు శత విధాలుగా ప్రయత్నిస్తున్నారు. ఖరీఫ్ ప్రారంభంలోనే కోటి ఆశలతో సాగు చేసిన మిరప దిగుబడులు ఆశించినంతగా రాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఎకరానికి కేవలం రెండు బస్తాలు మాత్రమే ప్రస్తుతం దిగుబడి రావడంతో పెట్టిన పెట్టుబడులు కూడా రాక రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోంది. ప్రస్తుతం పచ్చి మిర్చికి కొంత గిట్టుబాటు ధర ఉన్నప్పటికీ వాతావరణ మార్పులు, తెగుళ్ల కారణంగా దిగుబడి పూర్తిగా తగ్గిపోయింది. దిగుబడులు ఇలాగే ఉంటే మిరప పంటను దున్నివేసి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయక తప్పదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తెగుళ్ల బారిన పూల తోటలు : పూల సాగు చేసిన రైతులు ఎక్కువగా పండుగల సమయంలో మాత్రమే లాభాలు గడిస్తారు. ప్రస్తుతం పూల తోటలకు రేగ్గాయిపురుగు, త్రిప్స్, తెల్లదోమ, ఎర్రదోమ లాంటి తెగుళ్ల ఆశించాయి. ఈ తెగుళ్లతో మల్లెతోటల్లో ఎర్రమొగ్గ ఏర్పడి దిగుబడిపై ప్రభావం చూపుతోంది. వీటి నివారణకు పలుసార్లు మందులు పిచికారి చేస్తున్నా నియంత్రణ కావడం లేదని రైతులు వాపోతున్నారు. పంట దిగుబడి చేతికందాలంటే ఆరు దఫాలుగా మందులు పిచికారి చేయాల్సి వస్తోందని రైతులు చెబుతున్నారు. దీనికి రూ.15 వేల దాకా ఖర్చు వస్తోందని పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో అందిన దిగుబడి, మార్కెట్లో విక్రయాలతో సరి చూసుకుంటే లాభాలు ఆశాజనకంగా లేవని పూల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పత్తాలేని 'ఎన్‌టిఆర్ సుజల' : గ్రామీణ ప్రాంతాలలో శుద్ధజలం అందించే ఉద్దేశంతో ఉమ్మడి కర్నూలు జిల్లాలో 2018లో టిడిపి ప్రభుత్వ హయాంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఆధ్వర్యంలో 838 ఆర్‌ఓ ప్లాంట్లను సుజల స్రవంతి పథకం పేరుతో ఏర్పాటు చేశారు. ఎన్‌టిఆర్ సుజల పథకం, ఎంపీ నిధులు, గ్రామపంచాయతీ, ఎమ్మెల్యే నిధులతో వీటిని ఏర్పాటు చేశారు. కర్నూలు జిల్లాలో 211 గ్రామాలకు గాను 423 శుద్ధ జల కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఒక్కో శుద్ధిజల కేంద్రానికి రూ.2.18 లక్షల చొప్పున రూ. 14.25 కోట్ల నిధులను కేటాయించి ఏర్పాటు చేశారు. కొద్దిరోజుల పాటు మాత్రమే పనిచేసిన శుద్ధి జల కేంద్రాలు నిర్వహణ వ్యయం పెరగడంతో కనీసం విద్యుత్ బిల్లులు చెల్లించలేదన్న కారణంతో ఎలక్ట్రికల్ కరెంటు సరఫరా నిలిపివేయడంతో ప్లాంట్లు మూతపడ్డాయి. సంవత్సరాలు తరబడి గడుస్తున్నా దాని బాగోగుల గురించి పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం సుజల పథకం పేరు మార్చిందే తప్ప పైసా నిధులు విడుదల చేయలేదు. మళ్లీ టిడిపి అధికారంలోకి వచ్చినా వాటిని పట్టించుకోలేదు. కోట్లు ఖర్చు చేసిన తాగునీటి వాటర్ ప్లాంట్లు నిర్వహణ లేక నిరుపయోగంగా మారాయి.

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న చేనేత కార్మిక సంఘం నాయకులు

నేతన్న నేస్తం ద్వారా రూ.36 వేలివ్వాలి

కలెక్టర్‌కు చేనేత కార్మిక సంఘం వినతి

ప్రజాశక్తి -కోడుమూరు రూరల్

చేనేత కుంటుబాలకు చేనేత నేస్తం రూ.36వేలు ఇవ్వాలని శనివారం కోడుమూరుకు వచ్చిన కలెక్టర్ రంజిత్‌బాషాకు ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మికసంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. చేనేత కార్మికుల సమస్యల గురించి కలెక్టర్‌కు వివరించిన వారిలో చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కె.లక్ష్మన్న, జిల్లా కమిటీ సభ్యులు జిపి వీరన్న, కెబి రమేష్. ఎస్ గంగాధర్ ఉన్నారు. చేనేత కార్మికులకు కుటుంబాలకు 200 యూనిట్లు ఉచిత కరెంటు, గుర్తింపు కార్డు ఉన్న వారికి పెన్షన్లు ఇవ్వాలన్నారు. ముడి సరుకులపై జిఎస్‌టిని రద్దు చేయాలని, చేనేత కార్మికులకు గృహాలను మంజూరు చేయాలని, చేనేత కార్మికుల హెల్త్ కార్డ్ ఇప్పించాలని కోరారు. కోడుమూరు గ్రామంలో చేనేత భవనం పూర్తి అయ్యి రెండు సంవత్సరాలు కావొస్తుందని, వెంటనే ప్రారంభించాలని వారారు.కలెక్టర్ స్పందించి మీకు న్యాయం చేస్తానని చెప్పారు.



ముడుమాలలో సీజనల్ వ్యాధులు

సిఇఒ, డిపిఒ వెల్లడి

ప్రజాశక్తి-సి బెళగల్

ముడుమాలలో డెంగీ ప్రబలినట్లు లేదని సీజనల్ వ్యాధులు మాత్రమే వచ్చాయని సిఇఒ నాసరరెడ్డి, డిపిఒ భాస్కర్ పేర్కొన్నారు.శనివారం ఆ గ్రామాన్ని సందర్శించి పరిసరాలను పరిశీలించారు.ఇక్కడే మండలంలోని ముడుమాలలో డెంగీ కేసులున్నట్లు వార్తలు ప్రచారం అయ్యాయని అదంతా అవాస్తవం అని తెలిపారు. సీజనల్ వ్యాధులు ఈ వర్షాకాలం మొదలవుతాయని, అప్రమత్తత అవసరమనిని పేర్కొన్నారు.కాచి వడబోసిన నీటిని తాగాలని ప్రజలకు సూచించారు. అంతేకాకుండా మండలంలో సురక్షితమైన నీటిని అందించాలని, ఆరోగ్యం పట్ల మెలకువగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రాణెమ్మ, కార్యదర్శులు సైఫుల్లా బేగ్, సుధాకర్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'వాహన మిత్ర' వెంటనే అమలు చేయాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకర్

గత జూన్ మాసంలో ఇవ్వవలసిన వాహన మిత్ర పథకం సంవత్సరమైనా ఇంతవరకు అమలు చేయలేదని ఆగస్టు కంటే ముందే వాహన మిత్ర పథకం కింద రూ.15,000 ఆటో డ్రైవర్లకు వెంటనే మంజూరు చేయాలని ఎపి ఆటో ట్రాలీ డ్రైవర్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కార్మిక కర్షక భవన్ సిఐటియు కార్యాలయంలో న్యూ సిటీ ఆటోయూనియన్ కార్యదర్శి వర్గ సమావేశం ఎస్.హుసేన్‌వలి అధ్యక్ష తన నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి ఎపి ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్, న్యూ సిటీ ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.రాధాకృష్ణ మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మంచిదే అయితే లక్షలాది మంది ఆటో డ్రైవర్లు ప్రజలపై ఆధారపడి ఆటోలు నడుపుతున్నారని, ఉచిత బస్సు వల్ల ఆటోల జీవనాధారం అగమ్య గోచరంగా తయారవుతుందని ఇప్పటికే పక్క రాష్ట్రాల్లో పడుతున్న ఇబ్బందులు అనేకంగా ఉన్నాయని ప్రభుత్వం ఉచిత బస్సు పథకాన్ని అమలు చేసే లోగా నష్టపోతున్న ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం ఏ విధంగా ఆదుకుంటుందో తెలియజేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ఏడాది వాహన మిత్ర కింద రూ.15 వేలు ఇవ్వాలని సంవత్సరమైనా ఇంతవరకు ఆ ఊసే ఎత్తడం లేదని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వారందరికీ వాహన మిత్ర పథకాన్ని వర్తింపజేయాలని వారు డిమాండ్ చేశారు. పై సమస్యలపై ఈనెల 24న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. సమావేశంలో ఆటో యూనియన్ సిటీ నగర నాయకులు ఎస్.షంషీర్‌బాష, నబి, శీను, మళ్లీ, మధు ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత నగరంగా కర్నూలు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువుల ప్రదర్శనను ప్రారంభిస్తున్న కమిషనర్

కర్నూలును ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా కలిసి రావాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నగరపాలక కార్యాలయంలో 'ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువుల ప్రదర్శన' - 'ప్లాస్టిక్ వ్యర్థాలకు పునరుత్పాదక వస్తువుల అందజేత' కేంద్రాలను కమిషనర్ ప్రారంభించారు. అనంతరం సెల్ఫీ పాయింట్ పరిశీలించి, ఉద్యోగులచే కమిషనర్ స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. కమిషనర్ మాట్లాడుతూ.. నేల కాలుష్యంలో కీలక భూమిక పోషిస్తున్న ప్లాస్టిక్ సంచులు మానవాళికే కాకుండా మూగజీవాల ప్రాణాలకు సైతం ఎన్నో అనర్థాలను తెచ్చి పెడుతుందని, ఇవి పర్యావరణానికి ఎంతో ముప్పని పేర్కొన్నారు. వీటి స్థానంలో ప్రత్యామ్నాయ వస్తువుల వినియోగానికి ప్రజలు అలవాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, ఆర్ఒ జునైద్, కార్పొరేటర్ పరమేష్ పాల్గొన్నారు.

సమాజం కోసం సమయమిద్దాం: ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని, నగర పౌరుడిగా సమాజ శ్రేయస్సు, భావి తరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ సమయం కేటాయించాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ అన్నారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా 21వ వార్డులోని భాష్యం స్కూల్లో విద్యార్థులకు 'పర్యావరణ పరిరక్షణ' అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య తనిఖీదారుడు హుస్సేన్, తదితరులు, పాల్గొన్నారు.

ఉద్యానవనాల అభివృద్ధికి ప్రతిపాదనలివ్వండి : నగర పరిధిలో ఉన్న ఉద్యానవనాల అభివృద్ధికి ప్రతిపాదనలను రూపొందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ అధికారులను ఆదేశించారు. ఎల్ఐసి ఎంప్లాయిస్ కాలనీ, మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీ, వీనస్ కాలనీ, ప్రేమ్ నగర్ ప్రాంతాల పార్కులను కమిషనర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రాధాన్యత క్రమంలో పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, ప్రతి పార్కులో కనీస సౌకర్యాలు ఉండేలా చూడాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, డిఇ గంగాధర్, ట్రైనీ ఎఇ మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేస్తున్న కమిషన్ విశ్వనాథ తదితరులు

మాట్లాడుతున్న పెరుగువిజయ్‌వర్ధన్‌రెడ్డి

గీతాంజలిలో ల్యాంప్ లైటింగ్ ఉత్సవ్-2025

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు గాయత్రి ఎస్టేట్స్ లోని గీతాంజలి నర్సింగ్ కళాశాలలో ఈ రోజున 2024-25 బ్యాచ్ బిఎస్‌సి నర్సింగ్, పిబిబిఎస్‌సి నర్సింగ్, ఎంఎస్‌సి నర్సింగ్, విద్యార్థులకు ల్యాంప్ లైటింగ్ కార్యక్రమాన్ని కళాశాల ఆవరణలో ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల అధినేత పెరుగు విజయ్ వర్ధన్‌రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి క్రొత్తగా క్లినికల్ ట్రైనింగ్ పోయే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నర్సింగ్ క్లినికల్ ట్రైనింగ్‌లో మంచి ప్రవర్తన కలిగి ఉండి పేషంట్లకు మెరుగైన నాణ్యమైన సేవలు అందించాలని విద్యార్థులకు సూచించినారు. సీనియర్ నర్సింగ్ విద్యార్థులకు 80శాతం పైన మార్కులు సాధించిన వారికి నగదు బహుమతిగా ప్రతి విద్యార్థికి రూ.5,000 అందచేశారు. క్రీడలలో విజయం సాధించిన విద్యార్థులకు మొమెంటోలను బహూకరించినారు. కళాశాల ప్రిన్సిపల్ వసంత కుమారి నర్సింగ్ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి మాట్లాడుతూ విద్యార్థులను క్లినికల్ ట్రైనింగ్ పోతున్నందుకు వారికి శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల అధ్యాపకులు సంధ్య, స్వప్న, ఉష,సురేఖలు పాల్గొన్నారు. తదుపరి సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అందరిని అలరించినారు.

ఉపాధి సామాజిక తనిఖీ బహిరంగ సభ గందరగోళం

-ఉన్నతాధికారులపై ఇసి, టిఎల వీరంగం

ప్రజాశక్తి-సి బెళగల్



సి బెళగల్ మండలం లోని 18 పంచాయ తీలలో 2024 - 2025 మార్చి వరకు జరిగిన ఉపాధి పనుల నిమిత్తం శనివారం సామాజిక తనిఖీ బహిరంగ సభలో గందరగోళం నెలకొంది. మండలంలో మొత్తానికి 1021 పనులకు గాను రూ.12, 53,80,738 గాను రూ.1,70, 811 అవినీతి జరిగినట్లు అధికారులు పిడి వెంకటరమణ, విజిలెన్స్ అధికారి లోకేశ్వర్, అదనపు పిడి మాధవిలత, ఎపిడి అలీపీరా, ఎంపిడిఒ రాణెమ్మ, ఎపిఒ రామన్న, పిఆర్ ఎఇ వెంకట ప్రకాష్, హౌసింగ్ ఎఇ సుమంత్ లు వెల్లడి చేశారు. తప్పు ఒప్పులు రూ.1, 87,011 జరిగినట్లుతెలిపారు. ఇందులోనే ఇసి పృథ్వి, టిఎ అలైస్ ప్రియా వీరంగం సృష్టించారు. యనగండ్ల, గుండ్రేవుల, పోలకల్ గ్రామాల బాధ్యులుగా ఉన్న అధికారులు ఇసి, టిఎలు క్షేత్ర స్థాయిలో అవినీతి అక్రమాలు పాల్పడినట్లు తెలుపడంతో మేం ఏ తప్పు చేయలేదని కుట్ర పూరితంగా మాపై వెల్లడి చేయడం తగదని చిందులు వేశారు. ఎట్టకేలకు అధికార యంత్రాంగం, నాయకులు కలగజేసుకొని తగు నివేదికలు ఉన్నత అధికారులకు నివేదించారు.

తంగరడోణలో టెంకాయల వేలం

ప్రజాశక్తి - ఆస్పరి

టెంకాయల వేలం నిర్వహిస్తున్న అధికారులు

మండలంలోని తంగరడోన గ్రామంలో శ్రీచింతలముని, నల్లారెడ్డి స్వాముల వారి దశమి ఉత్సవాల సందర్భంగా శనివారం చింతలముని స్వామి దేవాలయం ఆవరణలో ఆలయ ధర్మకర్త పార్వతి, గ్రామ పెద్దల సమక్షంలో వేలం పాటలు నిర్వహించారు. ఈ వేలం పాటల్లో ఐదుగురు పాటదారులు పాల్గొనడంతో హోరాహోరీగా సాగింది. ఆదోనికి చెందిన రాంబాబు రూ.2.70 లక్షలకు పాట పాడి దక్కించుకున్నట్లు తెలిపారు. ధర్మకర్త పార్వతి మాట్లాడుతూ... ఆగస్టు 3, 4వ తేదీలలో జరిగే దశమి ఉత్సవాల్లో టెంకాయల వేలం పాట నిర్వహించామన్నారు. గతేడాది రూ.1.61 లక్షలకు వేలం పోయిందని, ఈ ఏడాది రూ.2.70 లక్షలకు పోగా రూ.1.09 లక్షల ఆదాయం వచ్చిందని తెలిపారు. సీతారామి రెడ్డి, మాజీ సర్పంచి గోపాల్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ వెంకన్న, ఎంపిటిసి నరసన్న, పులికొండ రంగన్న, మాబు, కృష్ణమూర్తి, రంగారెడ్డి, దస్తగిరి, తిక్కయ్య, శివప్ప, రంగముని, రాముడు, నల్లారెడ్డి, వెంకటరామి రెడ్డి, మల్లేశప్ప, రాముడు, నల్లన్న, ఈశ్వరప్ప పాల్గొన్నారు.

హామీల అమలులో 'కూటమి' విఫలం

- వైసిపి ఇన్‌ఛార్జీ బుట్టా రేణుక

గోనెగండ్లలో మాట్లాడుతున్న బుట్టా రేణుక

ప్రజాశక్తి - గోనెగండ్ల

ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని వైసిపి ఇన్‌ఛార్జీ బుట్టా రేణుక విమర్శించారు. శనివారం గోనెగండ్లలోని బాషా ఫంక్షన్ హాలులో కెవి.కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. హామీల అమలులో కూటమి విఫలమైన విషయాన్ని వైసిపి నాయకులు, కార్యకర్తలు నిలదీసేలా చూడాలని కోరారు. వైసిపి నాయకులు ప్రమోద్ రెడ్డి, నాగేష్ నాయుడు, బందే నవాజ్, దొరబాబు నాయుడు, మురళీ నాయుడు, వెంకట్రామి రెడ్డి, నజీర్ అహ్మద్, ఎస్‌బి.మన్సూర్, భాస్కర్ రెడ్డి, కైరవాడి మోహన్ రెడ్డి, చికెన్ రాజా, పద్మనాభం, నదీముల్లా పాల్గొన్నారు.

నమ్మకాన్ని గౌరవంగా భావిస్తున్నాం

ఎమ్మిగనూరు : తమపై నమ్మకాన్ని చూపి బాధ్యతలు ఇవ్వడాన్ని గౌరవంగా భావిస్తున్నామని వైసిపి రైతు విభాగం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మైనారిటీ నాయకులు బాబా ఖాన్ తెలిపారు. స్థానిక వైసిపి కార్యాలయంలో బుట్టా రేణుక, బుట్టా నీలకంఠప్ప, వైసిపి యూత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్‌ను సన్మానించారు. వైసిపి యూత్ తాలూకా అధ్యక్షులు, వైసిపి మహిళా విభాగం పట్టణ అధ్యక్షులు లతారెడ్డి, బనవాసి తెలుగు శ్రీనివాసులు, కడివెళ్ల ఉరుకుంద గౌడ్ పాల్గొన్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి - ఆదోని

ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు ఫిర్యాదు చేస్తున్న నాయకులు

వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే ఆస్పత్రిలో ఆంజనేయులు అనే రోగి మృతి చెందారని, కారకులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, కార్యదర్శి వర్గసభ్యులు గోపాల్, తిప్పన్న, పట్టణ కమిటీ సభ్యులు వెంకటేశులు, వీరేష్, నాగరాజు, వెంకటేష్, శ్రీనివాసులు ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ పద్మ కుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈనెల 18న ఉదయం 7 గంటలకు పట్టణంలోని రాయ నగర్‌కు చెందిన ఆంజనేయులు ఛాతి నొప్పితో ప్రభుత్వాస్పత్రికి వచ్చారని తెలిపారు. డ్యూటీలో ఉన్న వైద్యులు సరైన సమయంలో చికిత్స అందించక, అక్కడ సిబ్బందితో ప్రథమ చికిత్స చేసి చేతులు దులుపుకున్నారని చెప్పారు. సరైన సమయంలో వైద్యం అందకపోవడంతోనే ఆంజనేయులు మృతి చెందారన్నారు. కుటుంబ పెద్ద దిక్కు చనిపోవడంతో ఎలా బతికేదంటూ కుటుంబ సభ్యులు వాపోతున్నారని తెలిపారు. డ్యూటీలో వైద్యులు ఉన్నప్పటికీ రోగికి వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహించడం తగదన్నారు. ఆస్పత్రిలో 24 గంటల పాటు వైద్యులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

మైనింగ్ అనుమతులు రద్దుచేయాలి

- అధికారులను అడ్డుకున్న హత్తి బెళగల్ గ్రామస్తులు

ప్రజాశక్తి-ఆలూరు

ఆలూరు మండలం హత్తి బెళగల్ గ్రామ పరిధిలో ఉన్న కొండల్లో క్వార్ట్జ్ తవ్వడానికి ఇచ్చిన అనుమతులను రద్దుచేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. శనివారం హత్తి బెళగల్ గ్రామానికి విచారణకు వచ్చిన మైనింగ్ డిడి రవి చంద్రను అడ్డుకున్నారు. మైనింగ్ అధికారి రవి చంద్ర మాట్లాడుతూ... గ్రామ పరిధిలో ఉన్న సర్వే నెంబరు 969లోని కొండల్లో క్వార్ట్జ్ మైనింగ్ తవ్వకానికి 2005వ సంవత్సరంలో మైనింగ్ లీజుకు అనుమతి కోసం శేఖర్ అనే వ్యక్తికి అనుమతులు ఇవ్వాలని అప్పటి ఆలూరు తహశీల్దార్ మైనింగ్ శాఖకు రికమెండేషన్ చేశారని తెలిపారు. మైనింగ్ శాఖ 2021లో క్వార్ట్జ్ తవ్వకానికి లీజు మంజూరయిందని చెప్పారు. పొల్యూషన్, ఇతర అనుమతులు రావడం ఆలస్యమైందని, కంపెనీ వారు గత కొన్నిరోజులుగా రోడ్డు పనులు చేపడుతుండగా గ్రామస్తులు గ్రామ కొండల్లో మైనింగ్ అనుమతులను రద్దుచేయాలని కలెక్టర్‌కు స్పందనలో ఫిర్యాదు చేయగా కలెక్టర్ ఆదేశాలతో విచారణకు వచ్చినట్లు తెలిపారు. అందులో భాగంగా మైనింగ్‌కు, గ్రామానికి గల దూరాన్ని, ప్రజల అభిప్రాయాన్ని, రెవెన్యూ రికార్డులను పరిశీలించి నివేదికను జిల్లా ఉన్నతాధికారి దృష్టికి తీసుకెళ్లి తదుపరి ఆదేశాలతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అధికారులను అడ్డుకుంటున్న గ్రామస్తులు

భయాందోళనలో గ్రామస్తులు

- కమలాకర్ నాయుడు, గ్రామస్తుడు

గ్రామ కొండల్లో ఉన్న స్టోన్ క్రషింగ్‌లో 2018లో పేలుడు పదార్థాలు జెలిటిన్ స్టిక్స్ పేలి 16 మంది జార్ఖండ్, ఒరిస్సా కార్మికులు మాంసపు ముద్దలుగా ఏర్పడిన సంఘటనలు జరగడంతో గ్రామంలోని ఇళ్లు నెర్రలు ఇచ్చిన దృశ్యాలతో గ్రామస్తులు ఆందోళన చేయడంతో గ్రామ కొండల్లో మైనింగ్‌కు అనుమతులు ఇవ్వబోమని అప్పటి కలెక్టర్ ప్రజలకు తెలిపారు. మైనింగ్ కొండలకు గ్రామ నివాసాలు, బడి, గుడి ఆనుకొని ఉన్నాయి. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని జిల్లా అధికారులు అనుమతులను రద్దు చేయాలి.

మైనింగ్ అనుమతులను రద్దు చేయాలి

- పి.హనుమంతు, సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి

గ్రామస్తుల అభిప్రాయం మేరకు మైనింగ్ అనుమతులను రద్దు చేయాలి. గతంలో పేలుడు పదార్థంతో 16 మంది కార్మికులు మరణిస్తే మళ్లీ మైనింగ్ క్వాడ్జ్ తవ్వకాలకు ఎలా అనుమతులు ఇస్తారు. రద్దు చేయకపోతే సిపిఎంగా ఆందోళన చేపడతాం.

నీటిని విడుదల చేస్తున్న నాయకులు

గోనెగండ్లకు చేరుకున్న నీరు

ప్రజాశక్తి - గోనెగండ్ల

తుంగభద్ర ప్రాజెక్టు నుంచి ఎల్ఎల్‌సి దిగువ కాలువకు విడుదల చేసిన నీరు శనివారం గోనెగండ్లకు చేరుకుంది. స్థానిక ఎస్కేప్ ఛానెల్ వద్ద టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి తుంగభద్ర ప్రాజెక్టు వైస్ ఛైర్మన్ అచ్చుగట్ల హుస్సేన్ తుంగభద్ర జలాలకు జలహారతి ఇచ్చారు. అనంతరం గాజులదిన్నె ప్రాజెక్టులోకి 100 క్యూసెక్కులు, కోడుమూరుకు 70 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు ఎఇ పరమేష్ తెలిపారు. టిడిపి నాయకులు మాట్లాడుతూ... సమయానికి నీరు విడుదల చేసి రైతులకు సాగునీరు, గ్రామాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. టిడిపి నాయకులు ఎన్‌వి.రామాంజనేయులు, బేతాళ బడేసా, టౌన్ ప్రెసిడెంట్ రహమతుల్లా, శ్రీధర్ నాయుడు, పూజారి చంద్రశేఖర్, రమేష్ నాయుడు, వెంకటేశ్వర్లు, మదీనా, బాబు నాయుడు, కల్లపరి రంగముని, చిట్యాల మునెప్ప పాల్గొన్నారు.

నాలుగు రథాల్లో ఊరేగిన రాఘవేంద్రులు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలోని శ్రీరాఘవేంద్ర స్వామి మఠంలో ఉత్సవ మూర్తి అయిన ప్రహ్లాద రాయులను నాలుగు రథాల్లో ఊరేగించారు. శనివారం రాఘవేంద్రస్వామి దర్శనార్థమై శ్రీమఠం చేరుకున్న భక్తులు రథోత్సవ సేవలు నిర్వహించారు. వెండి గజానోత్సవం, కొయ్య, వెండి, స్వర్ణ రథాలపై ఉత్సవ మూర్తి ప్రహ్లాద రాయులను ఉంచి పీఠాధిపతులు సుభుదేంద్రతీర్థులు మంగళహారతులు ఇచ్చారు. అనంతరం మేళతాళాలు, మంగళ వాయిధ్యాల నడుమ శ్రీమఠం ప్రాకారంలో రథోత్సవాలను వైభవంగా నిర్వహించారు. శ్రీమఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపి.నరసింహ మూర్తి, సహాయక పిఆర్‌ఒ హొన్నొళ్లి వ్యాసరాజాచార్, శ్రీనాథ్ ఆచార్, సిఐ రామాంజులు పాల్గొన్నారు.

తూము ద్వారా నీటి విడుదల

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలంలోని పెద్దహరివాణం గ్రామ సమీపంలో ఎల్ఎల్‌సి తూము నుంచి శ్రీమహాయోగి లక్ష్మమ్మ అవ్వ చెరువుకు నీటిని విడుదల చేశారు. శనివారం వైసిపి సీనియర్ నాయకులు మెడికల్ నాగరాజ్, లక్ష్మమ్మ అవ్వ చెరువు ప్రెసిడెంట్ బోయ హుస్సేనప్ప నీటిని విడుదల చేశారు. ముందుగా గంగమ్మ తల్లికి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా అప్పటి ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి సహకారంతో ఈ తూము ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తూము ద్వారా శ్రీమహాయోగి లక్ష్మమ్మ అవ్వ చెరువుకు నీరు చేరుకోవడంతో పాటు చుట్టుపక్కన ఉన్న వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని చెప్పారు. రైతులు ఉప్పర వీరేష్, ఇరవడి నాగప్ప, వడ్డే రమేష్, కుప్పలదొడ్డి మల్లప్ప, సూరి పాల్గొన్నారు.

నీటిని విడుదల చేస్తున్న నాయకులు

ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లండి

- అధికారులను నిలదీసిన ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి - హొళగుంద

మండలాన్ని పట్టిపీడిస్తున్న ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులు అధికారులను నిలదీశారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపిపి నూర్ జాన్‌బీ అధ్యక్షత వహించారు. ప్రజాప్రతినిధులు మల్లికార్జున, కెంచప్ప మాట్లాడుతూ... ఎస్సీ హాస్టల్‌ను మూసేయడం వల్ల విద్యార్థులు చదువుకు దూరమయ్యారని, కెజిబివిలో సీట్లు పెంచి డ్రాపౌట్ శాతాన్ని తగ్గించేందుకు తీర్మానం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. వ్యవసాయ శాఖపై ఎఒ ఆనంద్ మాట్లాడుతూ... పంట బీమా చెల్లించాలని, యూరియా కొరత లేకుండా చూస్తామని తెలిపారు. ప్రతి పంచాయతీలో రైతు సేవా కేంద్రంలో యూరియా అందుబాటులో ఉంచాలని, గతంలో చాలామంది రైతులు పంట బీమా చెల్లించినా పరిహారం రాలేదని, మండలంలో చాలామంది రైతులు బయో మందులు వాడి నష్టపోతున్నారని, అరికట్టడంలో అధికారులు విఫలమయ్యారని ప్రజాప్రతినిధులు సభాదృష్టికి తెచ్చారు. మండలాన్ని తాగునీటి సమస్య పట్టిపీడిస్తోందని, భవిష్యత్తులో సమస్య తలెత్తకుండా చూడాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ రామలీలపై మండిపడ్డారు. ఆయా శాఖలో ముఖ్యమైన అధికారులు రాకుండా కింది స్థాయి అధికారులను పంపడం వల్ల సమస్యలు పరిష్కారం కావని ఎంపిడిఒ విజయ లలిత దృష్టికి తీసుకెళ్లారు. వచ్చే సమావేశానికి కచ్చితంగా ఆయా శాఖల అధికారులు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు కాకుండా వారి భర్త, కుమారులు హాజరు కావడంపై విమర్శలు వ్యక్తం చేశారు. జడ్‌పి వైస్ ఛైర్మన్ బొజ్జమ్మ, డిప్యూటీ ఎంపిడిఒ చక్రవర్తి, ఆర్‌ఐ మహేష్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

ప్లాస్టిక్ వాడకం నిషేధం : కమిషనర్ కృష్ణ

ప్రజాశక్తి -ఆదోని

పర్యావరణానికి ఆటంకంగా మారనున్న ప్లాస్టిక్ వాడకాన్ని ప్రతి ఒక్కరూ తగ్గించి నిషేధానికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కృష్ణ కోరారు. శనివారం మున్సిపల్ మెడికల్ ఆఫీసర్ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో 'స్వచ్ఛాంధ్ర, ప్లాస్టిక్ నిషేధం'పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ మైదానం నుంచి శ్రీనివాస భవన్ ప్రధాన రోడ్డు గూండా భీమాస్ సర్కిల్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బజారుకు వెళ్లేటప్పుడు సంచులు తీసుకెళ్లే అలవాటు చేసుకోవాలన్నారు. వాడకం తగ్గించినప్పుడే ప్లాస్టిక్‌ను పూర్తిగా నిర్మూలించవచ్చని తెలిపారు. శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు రంజిత్ కుమార్, నాగరాజు, రవి పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** మున్సిపల్ కార్యాలయం నుంచి సోమప్ప సర్కిల్ మీదుగా గాంధీ సర్కిల్ వరకు స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ప్లాస్టిక్ వాడకం నిషేధంపై మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేశారు. అంబేద్కర్ సర్కిల్‌లోని ఓ హోటల్‌లో తనిఖీలు చేపట్టారు. ప్లాస్టిక్ కవర్లు వాడుతున్నందుకు జరిమాన విధించి హోటల్‌ను మూయించారు. డిఇ నీరజ, రాజు నాయక్, ఎఇ మదన్ కుమార్, శరత్ కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, మెప్మా పిఒ జయవర్ధన్ పాల్గొన్నారు. **నందవరం** మండలం టి.సోమల గూడూరు గ్రామంలో కార్యక్రమం చేపట్టారు. ఎంపిడిఒ పుల్లయ్య, తహశీల్దార్ శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపిడిఒ సందీప్, సోమలగూడూరు టిడిపి నాయకులు వెంకటరామిరెడ్డి, రామలింగారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, గోపాల్ రెడ్డి, కె.వెంకట రామిరెడ్డి, చంద్రశేఖర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారెడ్డి, ఎపిఎం రాఘవేంద్ర, ఏపీవో శ్రీనివాసులు, ఆర్‌బ్ల్యుఎస్ ఎఇ బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి షాహిద్ పాల్గొన్నారు. **మంత్రాలయం** పంచాయతీ కార్యాలయం నుంచి రాఘవేంద్ర సర్కిల్, ఆర్‌టిసి బస్టాండ్, తహశీల్దార్ కార్యాలయం వరకు విద్యార్థులు, అధికారులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. రాఘవేంద్ర సర్కిల్‌లో మానవహారం ఏర్పాటు చేసి, తహశీల్దార్ కె.రమాదేవి ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేయించారు. గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులు పౌరకలు చేతపట్టుకొని పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఎంపిడిఒ నూర్జహాన్, ఎంఇఒ మొయినుద్దీన్, పంచాయతీ కార్య నిర్వహణాధికారి ఉపేంద్ర రెడ్డి పాల్గొన్నారు. **కోసిగి** పంచాయతీ కార్యాలయం నుంచి వైఎస్ఆర్ సర్కిల్ వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. మేజర్ పంచాయతీ సర్పంచి అయ్యమ్మ, ఎంపిడిఒ ఈశ్వరయ్య స్వామి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు ముత్తురెడ్డి, మాణిక్యరాజు, వక్రాణి వెంకటేశ్వర్లు, జక్కనగేని వెంటేశ్వర్లు, హొళగుంద కోసిగయ్య, జ్ఞానేష్, వందగల్లు నరసింహులు, బాలికల ప్రధానోపాధ్యాయులు పరిమళ దేవి, రాజేష్, పీడీ ఖలీల్ అమ్మద్ పాల్గొన్నారు.

ఆదోనిలో మాట్లాడుతున్న కమిషనర్ కృష్ణ

ఎమ్మిగనూరులో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

నందవరంలో...

యూరియా కొరత లేకుండా చేస్తాం : డైరెక్టర్

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

నియోజకవర్గంలోని యూరియా కొరత లేకుండా చేస్తామని మదిరె సొసైటీ డైరెక్టర్ మగ్దూం బాష తెలిపారు. శనివారం మదిరె సహకార సంఘం ఛైర్మన్ దామోదర్ చౌదరి, టిడిపి ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు మదిరె గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కూటమి ప్రభుత్వంపై ప్రతిపక్షాలు అపోహలు సృష్టిస్తున్నాయని, యూరియా కొరత లేకుండా చూస్తామని తెలిపారు. మదిరె గ్రామ రైతులు, టిడిపి నాయకులు వీరేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డైరెక్టర్ మగ్దూం బాష

సమస్యలు తెలుసుకునేందుకే 'తొలిఅడుగు'

- మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు

ప్రజాశక్తి - ఆదోని

సమస్యలను తెలుసుకునేందుకే 'సుపరిపాలనలో తొలిఅడుగు' నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు తెలిపారు. శనివారం పట్టణంలోని 21వ వార్డు మహాత్మా గాంధీ నగర్‌లో వార్డు ఇన్‌ఛార్జీ బాబు నాయుడు ఆధ్వర్యంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' నిర్వహించారు. కురువ కార్పొరేషన్ ఛైర్మన్ దేవేంద్రప్ప, ఎల్ఎల్‌సి డిస్ట్రిబ్యూటరీ ఛైర్మన్ బసాపురం రామస్వామి, సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, మదిరె సింగిల్‌విండో ఛైర్మన్ దామోదరం చౌదరిలు హాజరయి ఇంటింటికీ తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

కాలనీకి అడ్డంగా గోడ కట్టారు

మహాత్మ గాంధీ నగర్‌లోని నివాసాలకు రాకపోకలు సాగించేందుకు అవకాశం లేకుండా గత ప్రభుత్వంలో అడ్డంగా గోడ కట్టారని మహిళలు మీనాక్షి నాయుడు దృష్టికి తెచ్చారు. గతంలో నిర్మించిన సిమెంట్ రోడ్డును తవ్వించి, రియల్టర్ గోడ అడ్డంగా కట్టి ప్లాట్లుగా క్రయవిక్రయాలు జరుపుకున్నారని తెలిపారు. తమ కాలనీకి రాకపోకలు సాగించేందుకు ఇబ్బందిగా ఉందని, యథావిధిగా రోడ్డు వేయించాలని కోరారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని మీనాక్షి నాయుడు హామీ ఇచ్చారు. నాయకులు శ్రీకాంత్ రెడ్డి, తిమ్మప్ప, వెంకటేష్ చౌదరి, వీరేష్, గుడిసె శ్రీరాములు, లక్ష్మీనారాయణ, గిడ్డి శంకర, శ్రీనివాస్ ఆచారి రాజు, రాజారత్నం, మదిరె వీరేష్, మాజీ ఎంపిటిసి రంగన్న, కల్లుబోతుల రంగన్న, నీలకంఠప్ప పాల్గొన్నారు. **హొళగుందలో** 'సుపరిపాలనలో తొలిఅడుగు' నిర్వహించారు. టిడిపి ఇన్‌ఛార్జీ వీరభద్ర గౌడ్ ఆధ్వర్యంలో బీసీ కాలనీ, బుడగజంగాల కాలనీ, బస్టాండ్ వద్ద ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంచారు. ఎల్ఎల్‌సి డిసి ఛైర్మన్ మిక్కిలినేని వెంకట శివ ప్రసాద్, రాజా, పంపన్న గౌడ్, రాజా గౌడ్, గిరి మల్లేష్ గౌడ్, విజయ్ పాల్గొన్నారు. **దేవనకొండ** మండలం కె.వెంకటాపురం, బుర్రకుంట గ్రామంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' నిర్వహించారు. వాల్మీకి కార్పొరేషన్ ఛైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, టిడిపి మండల కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్‌లు ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను, అభివృద్ధిని వివరించారు. నాయకులు ఉచ్చీరప్ప, రామారావు నాయుడు, రాజశేఖర్ గౌడ్, దేవేంద్ర, తిమ్మయ్య, సూరన్న గౌడ్ పాల్గొన్నారు. అలాగే తెర్నేకల్ గ్రామంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' నిర్వహించారు. టిడిపి మండల నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున, క్లస్టర్ ఇన్‌ఛార్జీలు బడిగింజల రంగన్న, వెంకటస్వామి గౌడ్‌లు టిడిపి నాయకులు చిన్న వెంకప్ప, నాగేష్, చిన్న రాముడు, కోలంట్ల తిమ్మప్పతో కలిసి ఇంటింటికీ తిరిగారు. టిడిపి నాయకులు చిన్న వెంకట్రాముడు, చింతా మధుసూదన్, శ్రీరాములు, భాస్కర్, ఐ టిడిపి రామాంజనేయులు, మురళీ పాల్గొన్నారు. **కోసిగి** మండలం పెద్ద భూంపల్లి, దుద్ది గ్రామాల్లో టిడిపి ఇన్‌ఛార్జీ రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి యువ నాయకులు రాకేష్ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు జ్ఞానేశ్, దుద్ది సర్పంచి వరలక్ష్మి ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. టిడిపి నాయకులు ముత్తురెడ్డి, వీరారెడ్డి, హనుమంతు, ప్రదీప్, ఆంజనేయ, రామిరెడ్డి, హనుమంతు, రమేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

ఆదోనిలో మాట్లాడుతున్న మీనాక్షి నాయుడు

గ్రూపు రాజకీయాలొద్దు : టిడిపి

ప్రజాశక్తి - చిప్పగిరి

బెల్దోనలో మాట్లాడుతున్న నాయకులు

గ్రూపు రాజకీయాలు వద్దని, గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని కర్నూలు సిటీ ఎన్నికల పరిశీలకులు, మాజీ జడ్‌పిటిసిల సంఘం అధ్యక్షులు ఏరూరు మీనాక్షి నాయుడు కోరారు. బెల్దోన గ్రామంలో సర్పంచి కరివేముల సావిత్రి ఆధ్వర్యంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' నిర్వహించారు. ముఖ్య మంత్రి చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వంలో ప్రతి గ్రామమూ అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ లబ్ధిదారులతో మాట్లాడారు. కుందనగుర్తి సర్పంచి కొండా పురుషోత్తం, మాజీ వైస్ ఎంపిపి వెంకటేశులు, టిడిపి సీనియర్ నాయకులు కరివేముల గోవిందు, సాగునీటి సంఘం అధ్యక్షులు ధనుంజయ, మాజీ సర్పంచి భీమప్ప, సాగునీటి సంఘం మాజీ డైరెక్టర్ శ్రీనివాసులు, బంటనహాళ్ సురేష్, మిరపకాయల చంద్ర, కోనంకి సతీష్, ఉప సర్పంచి ముద్దప, జనార్ధన స్వామి, బోగేష్ పాల్గొన్నారు.


హొళగుందలో మాట్లాడుతున్న నాయకులు

దేవనకొండ

కోసిగి

బురద రోడ్లకు మోక్షమెప్పుడు..?

ప్రజాశక్తి - మంత్రాలయం

రోడ్డుపై ప్రహరిస్తున్న మురుగు నీరు

టిడిపి అధికారంలోకి వచ్చి ఏడాదయిన సందర్భంగా ప్రభుత్వం 'సుపరిపాలనలో తొలి అడుగు' నిర్వహించింది. వైసిపి ప్రభుత్వంలో రహదారులను, పల్లెల్లో రోడ్లను వేయడంలో నిర్లక్ష్యం చేశారని ఎన్నికల సమయంలో వైసిపిపై టిడిపి నాయకులు విమర్శలు చేశారు. అధికారంలోకి రాగానే పల్లెపండగ పేరుతో గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు వేయకుండా అక్కడక్కడ స్థానిక నాయకులు చెప్పిన చోట మాత్రమే వేసి చేశామనిపించుకున్నారు. 'తొలి అడుగు' పేరుతో గ్రామాల్లో పర్యటించిన టిడిపి ఇన్‌ఛార్జీ ఎన్.రాఘవేంద్ర రెడ్డికి బురద రోడ్లు, చెత్తాచెదారంతో నిండిన మురుగు కాలువలు స్వాగతం పలికాయి. బురదరోడ్లకు ఎప్పుడు లభిస్తుందోనని ఆయా గ్రామాల ప్రజలు ఎదురుచూస్తున్నారు. మండలంలోని చెట్నిహల్లి, బూదూరు, కలుదేవకుంట గ్రామాల్లో 'తొలి అడుగు'లో ఇంటింటికీ తిరుగుతూ టిడిపి కరపత్రాలు అందజేసి పథకాలు అందుతున్నాయా అని అడుగుతూ ముందుకు సాగారు. కొన్ని చోట్ల మట్టి రోడ్లపై నీరు నిలవడం వల్ల కొందరు మహిళలు రోడ్డు వేయించాలని కోరారు. రోడ్లు లేక, మురుగు కాలువలు లేక వర్షపు నీటితో పాటు ఇళ్ల నుంచి వచ్చే నీరు రోడ్లపై చేరడం వల్ల దోమలు, ఈగలు వ్యాప్తి చెంది వ్యాధుల బారిన పడుతున్నామని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటి కుళాయిల వద్ద చెత్తాచెదారంతో నిండిన మురుగు కాలువలను శుభ్రం చేసేవారు లేరని మొరపెట్టుకున్నారు. స్పందించిన ఇన్‌ఛార్జీ రాఘవేంద్ర రెడ్డి... ఇప్పటికే చాలా గ్రామాల్లో రోడ్లు, డ్రెయినేజీలు వేయించినట్లు తెలిపారు. మిగిలిన రోడ్లు, డ్రెయినేజీ కాలువలు కూడా వేయిస్తామని హామీ ఇచ్చారు.

ఫాసిజానికి వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు

- సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రసాద్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఫాసిజానికి వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహిద్దామని, కారంచేడు నరమేధానికి 40 ఏళ్లయిన సందర్భంగా దళిత మృత వీరులకు నివాళులర్పిద్దామని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పి.ప్రసాద్ కోరారు. శనివారం స్థానిక కుర్ణి కమ్యూనిటీ హాలులో జిల్లా సదస్సు నిర్వహించారు. జిల్లా కమిటీ సభ్యుడు ఏసురాజు అధ్యక్షత వహించారు. మానవహక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి దేవేంద్ర, ఎఐసిసి రాష్ట్ర కార్యదర్శి మల్లెల ఆల్‌ఫ్రెడ్ రాజు, పిఒడబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి మణి మాట్లాడారు. దేశ, రాష్ట్రవ్యాప్తంగా దళితులు, మైనార్టీలపై హత్యలు, అత్యాచారాలు, దాడులు, నిర్బంధాలు, దౌర్జన్యాలు, శిరోమండనాలు, విధ్వంసాలు పెరిగాయని తెలిపారు. భూస్వామ్య పెత్తందారి, కార్పొరేట్ శక్తులు ఏకమై సాగిస్తున్న ఈ దాడులను ప్రతిఘటించాలని కోరారు. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రసాద్, వెంకప్ప, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్, కార్యదర్శి మహేంద్ర బాబు, సిపిఐ జిల్లా నాయకులు పంపన్న గౌడ్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దేవసహాయం, ఎంఆర్‌పిఎస్ నాయకులు ఆనంద్ చైతన్య, యుటిఎఫ్ నాయకులు నాగమణి, బీసీ సంఘం నాయకులు గణేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రసాద్

సారూ.. మా కడుపు కొట్టొద్దు

- రోడ్డు సైడ్ దుకాణదారులు ఆవేదన

ప్రజాశక్తి - ఆదోని

రోడ్డు సైడ్ దుకాణాలు ఏర్పాటు చేసుకుని ఉపాధి పొందుతున్న తమను వీధి పాలు చేయవద్దని మహిళల ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని ఆలూరు రోడ్డు తిమ్మారెడ్డి బస్టాండ్ సమీపంలో రోడ్ సైడ్ దుకాణాలను తొలగిస్తున్నారని తెలియడంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొంది. మున్సిపల్ ఉద్యోగులు జెసిబిని ఘటన స్థలానికి తీసుకొచ్చారు. తమ ప్రాణం పోయినా జరిగే ప్రసక్తే లేదని మహిళలు భీష్మించడంతో పరిస్థితి గందరగోళంగా మారింది. 40 ఏళ్లుగా ఆలూరు రోడ్డులో దుకాణాలు నిలుపుకొని వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నామని, జీవనాధారం దూరం చేస్తామనడం సమంజసం కాదంటూ దుకాణ నిర్వహణ మహిళలు శారదమ్మ, కృష్ణవేణి, సుజాత, వెంకమ్మ కన్నీటి పర్యంతమయ్యారు. ఉపాధిని దూరం చేస్తే తామెలా బతకాలని ప్రశ్నించారు. ఆదోనిలో ఎన్నో అక్రమ కట్టడాలు, భవంతులు ఉన్నాయని, వాటిపై ప్రేమ చూపి ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా వ్యాపారాలు చేసుకునే పేదలపై కోపం ప్రదర్శించడం దుర్మార్గమంటూ ప్రభుత్వంపై దుమ్మెత్తి పోశారు. ఇలాగే వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోమని, ప్రతిఘటించేందుకు కూడా వెనకాబోడమని హెచ్చరించారు. పరిస్థితి అదుపు తప్పుతుందని గ్రహించిన మున్సిపల్ ఉద్యోగులు జెసిబిని వెనక్కి తీసుకెళ్లారు.

మాట్లాడుతున్న చిరు వ్యాపారులు

గుంతలు పూడ్చాలని వైసిపి నిరసన

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

రోడ్డులో గుంతలు పూడ్చాలని వైసిపి నాయకులు నిరసన చేపట్టారు. శనివారం మండలంలోని పెద్దహరివాణం గ్రామంలో రోడ్డు గుంతల్లో వరి నాట్లు వేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచి రాము, వైసిపి సీనియర్ నాయకులు మెడికల్ నాగరాజ్, కుప్పలదొడ్డి గర్జప్ప, బిపి.వీరేష్, ఢాబా మల్లిరెడ్డి, బజారప్ప, మధు, బరికి మల్లయ్య, మరలింగప్ప, బిపి.బలరాం మాట్లాడారు. ఆదోని-శిరుగుప్ప, పెద్దహరివాణం-హెబ్బటం రోడ్డు గూండా నిత్యం వందలాది వాహనాలు ప్రయాణిస్తున్నాయని తెలిపారు. గుంతలు పడడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. అధికారులు గుంతలు పూడ్చడం లేదని విమర్శించారు. సంబంధిత అధికారులు రోడ్డులో గుంతలు పూడ్చాలని కోరారు. లేకపోతే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. నాయకులు మీసేవ నాగరాజు, కుప్పలదొడ్డి మల్లప్ప, ఢాబా చంద్ర, బండి తిమ్మప్ప, మదిరె సర్పంచి నారాయణ, మాలింగ, సున్ను సాబ్, బిపి.లింగ, గౌరవ చిదానంద, వెల్డింగ్ శేషు పాల్గొన్నారు.

రోడ్లపై వరి నాట్లు వేసి నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

మురుగు నీటితో జలమయమైన రోడ్డు

నిధులు మురుగుపాలు

- మారని పరిస్థితి

ప్రజాశక్తి - ఆదోని

చిన్నపాటి వర్షం కురిసినా పల్లపు ప్రాంతాలు జలమయమవుతున్నాయి. మురుగు కాలువల వెడల్పు పేరుతో లక్షలాది రూపాయలు ఖర్చు చేశారు. పరిస్థితి మాత్రం మారలేదు. వర్షం కురిసిన ప్రతిసారీ రోడ్డుపై మురుగునీరు నిలిచి ఉండడంతో నీటిలోనే నడవాల్సిన పరిస్థితి ఉంది. పట్టణంలో శనివారం భారీ వర్షం కురిసింది. వర్షపు నీరు రోడ్డుపై నిలవడంతో బైకులు మునిగిపోయాయి. పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, రెవెన్యూ భవన్, మున్సిపల్ రోడ్డు, శ్రీనివాస్ భవన్ వెనుక ప్రాంతం మురుగునీటితో రోడ్డు నిండిపోయింది. సుమారు గంటపాటు వర్షం కురవడంతో ఆ ప్రాంతమంతా జలమయమైంది. మురుగునీరు నిలవడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. నీరు నిల్వకుండా చూడాలని కోరుతున్నా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. కాలువలో చెత్తాచెదారం పేరుకుపోవడంతోనే మురుగునీరు పొంగిపొర్లి రోడ్డుపై ప్రవహిస్తోందని చెబుతున్నారు. ప్రతిసారీ కాలువల మరమ్మతు పేరుతో లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నా పరిస్థితి మాత్రం మారడం లేదు.

పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

పట్టణంలోని అమరావతి నగర్ 35వ వార్డు సచివాలయం పరిధిలో పని చేస్తున్న ఐదుగురు మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు కూటమి ప్రభుత్వం సరఫరా చేసిన బూట్లు, కోటు, సాక్సులు, గ్లౌజ్‌లు, మాస్కులు, సబ్బులను కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఇస్తున్న వస్తువులను కార్మికులు పనిచేసే సమయములో ఉపయోగించుకుని ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. వెల్లాల మధుసూదన శర్మ, పరశురాం, సచివాలయ అడ్మిన్ నాగబాబు, సెక్రటరీలు అపర్ణ, రాజేశ్వరి, హైమావతి, శ్రీనివాసులు, ప్రశాంత్, ఖాజీబీ, హరిప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థి బస్సు సౌకర్యం కల్పించాలి

- డిఎంకు ఎస్ఎఫ్ఐ వినతి

ఆర్‌టిసి డిఎంకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఆదోని

పట్టణం నుంచి ఎర్రకోట ఇంజినీరింగ్ కళాశాల వరకు ప్రత్యేక విద్యార్థి బస్సు సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు కోరారు. శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్‌టిసి డిపో మేనేజర్ రఫీక్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు నాగరాజు, శశిధర్, నరసింహ, రవి, రాజు, మహేష్ పాల్గొన్నారు.

'ఎల్లార్తి'లో స్కూల్ క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశం

ప్రజాశక్తి - హొళగుంద

ఎల్లార్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన రావు మాట్లాడారు. ఎల్లార్తి క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో 14 స్కూలు మ్యాపింగ్ చేసినట్లు తెలిపారు. మొత్తం 41 మంది ఉపాధ్యాయుల్లో 37 మంది సమావేశానికి హాజరయ్యారని చెప్పారు. షెడ్యూల్ ప్రకారం సమావేశం జరిగిందన్నారు.

సమావేశానికి హాజరయిన ఉపాధ్యాయులు

ప్రతి కార్యకర్తకూ అండగా ఉంటాం

- వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్‌రెడ్డి

ప్రజాశక్తి - కోసిగి

కష్టకాలంలో ప్రతి కార్యకర్తకూ అండగా ఉంటామని వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్ రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక సిద్ధారుడా ఆశ్రమంలో ఎంపిపి పెండేకల్లు ఈరన్న అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ' అంటూ ప్రతి గడపలో క్యూఆర్ స్కాన్ చేసి తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగంతో ప్రతి కార్యకర్త వేధింపులకు గురైన విషయం జగన్, బాలనాగిరెడ్డి గుర్తు పెట్టుకున్నారని, పార్టీ ఫిరాయింపులను ఉపేక్షించేది లేదని చెప్పారు. జిల్లా కార్యదర్శి, మండల ఇన్‌ఛార్జీ పి.మురళీ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

రూ.20 వేల ఆర్థిక సాయం

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రంగప్పగట్టు ప్రాంతానికి చెందిన వాలంటీరు గ్యాలం వెంకటేష్‌కు చెందిన కిరాణ దుకాణాన్ని కూటమి నాయకులు ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న ప్రదీప్ రెడ్డి బాధితుడు వెంకటేష్‌ను పరామర్శించి, ఆర్థిక సహాయం కింద రూ.20 వేలు అందజేశారు. రాంపురం రెడ్డి సోదరులకు, మండల ఇన్‌ఛార్జీ మురళీ రెడ్డికి వాలంటీర్ వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రదీప్ రెడ్డి

ఫ్లోరోసిస్‌పై అవగాహన అవసరం

జిల్లా నోడల్ అధికారి డాక్టర్ రఘు తనిఖీ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ఫ్లోరోసిస్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని జిల్లా నోడల్ అధికారి డాక్టర్ రఘు అన్నారు. కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి సల్కాపురంలో జరుగుతున్న సంచార చికిత్స కార్యక్రమన్ని జిల్లా నోడల్ అధికారి డాక్టర్ రఘు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . ఫ్లోరోసిస్ వలన కలిగే సమస్యలపై అవగాహన కల్పించారు. సాధరణంగా ఫ్లోరైడ్ నీటిని తాగడం వలన దంతాలు పసుపు, గోధుమ రంగులోకి మారడం, కిడ్నీ సంబంధిత వ్యాధులు ఎముకలు గుండ్రంగా వంగిపోయి కీళ్ళు నొప్పి రావడం, కండరాల బలహీన పడడం, ప్రేగు గోడలు దెబ్బతిని పోషకాలు ఖనిజా లవణాలు శోషణ జరగక రక్తహీనతకు గురయ్యే అవకాశం, దప్పిక తీరకపోవడం, పిల్లల పెరుగుదలపై ప్రభావం చూపుతుందన్నారు. ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ సుధాకర్ మాట్లాడుతూ బీడీ, చుట్ట, పాన్, పాన్ మసాలా వంటివి ఉపయోగించడం వలన ఫ్లోరోసిస్ సంబంధిత ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. మల్టివిటమిన్, ఐరన్, జింక్, క్యాల్షియం విటమిన్ సి ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. అనంతరం బాధితులకు ఉచితంగా మల్టీ విటమిన్ విటమిన్ సి మాత్రలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమములో ఆరోగ్య కార్యకర్త సరళ,మహేశ్వరి,ఆశా కార్యకర్త లక్ష్మీదేవి ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

సల్కాపురంలో పోస్టర్‌ను విడుదల చేస్తున్న వైద్యులు, స్థానికులు

కూటమి పాలనలో అన్నీ స్కాములే

కర్నూలు మండల విస్తృత స్థాయి సమావేశంలో ఆదిమూలపు సతీష్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో స్కీంలు లేవని, అన్నీ స్కాంలేనని వైసిపి కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఆదిమూలపు సతీష్ విమర్శించారు. ఎన్నికల సమయంలో నమ్మించి మోసం చేయడం బాబు నైజమని, ఇచ్చిన మాటకు కట్టుబడి 100 శాతం హామీలు అమలు చేయడం మాజీ సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి నైజమని అన్నారు. కర్నూలు మండల వైసిపి విస్తృత స్థాయి సమావేశం శనివారం డాక్టర్ ఆదిమూలపు సతీష్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం వైఎస్ జగన్ అర్హులందరికీ అన్నీ పథకాలు అందిస్తే...ఇవిఎంల ద్వారా సీఎం అయి చంద్రబాబు సిఎం అయ్యారన్నారు. వైసిపి వాళ్లకు మేలు చేస్తే పాముకు పాలు పోసినట్లే అని చెబుతున్నారంటే ఆయన ఎంత దుర్మార్గపు ముఖ్యమంత్రో ప్రజలు ఆలోచించాలన్నారు. వైఎస్ జగన్‌ను చూస్తే ఆరోగ్య శ్రీ, డ్యాంలు, అమ్మఒడి, నాడు-నేడు, కార్పొరేట్ విద్య, సంక్షేమ పథకాలు, అభివృద్ధి చిహ్నాలు గుర్తుకు వస్తాయని, చంద్రబాబును చూస్తే వెన్నుపోటు, నయవంచన, ప్రజలకు హామీలిచ్చి మోసం చేసిన మోసగాడుగా గుర్తుకు వస్తారన్నారని ఆరోపించారు. తల్లికి వందనం అంటూ అర్హులైన తల్లులకు పథకాలు ఇవ్వకుండా పంగనామాలు పెట్టారన్నారు. దీపం పథకంలో సంవత్సరానికి మూడు సిలిండర్లు ఇస్తామని చెప్తే ఆ దీపం వెలగకుండానే ఆరిపోయిందని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని, అంతకు రెండు రెట్లు మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించే బాధ్యత ప్రతి కార్యకర్త, నాయకుడు తీసుకోవాలన్నారు. డాక్టర్ ఆదిమూలపు సతీష్‌ను పార్టీ కర్నూలు మండల కన్వీనర్ మోహన్ బాబు గజమాలతో సత్కరించారు. 40వ వార్డు కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మెంబర్, కోడుమూరు ఆర్‌టిఐ విభాగం అధ్యక్షులు విక్రమ్ సింహారెడ్డి, జడ్పిటిసి ప్రసన్నకుమార్, వైస్ ఎంపిపి నెహెమియా, జిల్లా కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, కర్నూలు జిల్లా డాక్టర్ సింగ్ అధ్యక్షులు హరికష్ణ రెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షులు డి వాసు, రేమట సంపత్ కుమార్, కార్మిక శాఖ జిల్లా ఉపాధ్యక్షులు ఆదాం, కోడుమూరు నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు ఎంకే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ఆదిమూలపు సతీష్

రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం

మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

ప్రజాశక్తి-క్రిష్ణగిరి

రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని చంద్రబాబు నాయుడు మాటలు ఒట్టి బూటకమేనని ప్రజలు చంద్రబాబు చెప్పిన మాటలు విని ప్రజలు మోసపోతున్నారని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. క్రిష్ణగిరి మండలంలోని అమకతాడులో వైసిపి కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం క్రిష్ణగిరి ఎంపిపి కంగాటి వెంకటరామిరెడ్డి, మండల కన్వీనర్ ఆర్‌బి వెంకట రాముడు, గ్రామ సర్పంచి సర్వేశ్వరి, బాలు బాబు సూరిటి మోసం గ్యారెంటీ విస్తృత స్థాయిసమావేశం వారి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. కంగాటి శ్రీదేవికి వైసిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఆమె మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసింది శూన్యమన్నారు. మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టినప్రతిపథకాన్నీ కాపీ కొట్టి కొన్ని మాత్రమే ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. కులాలు మతాలు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి న్యాయం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిదేఅని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో టిడిపి వాళ్లకే లాభాలు చేకూరు విధంగా పథకాలు ఉన్నాయని తెలిపారు. చంద్రబాబు హామీలు నీటిమూటలయ్యాయన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్కు రాజ్యాంగం నడుస్తుందన్నారు. లోకేష్ చేస్తున్న ఆగడాలకు హద్దే లేకుండా పోతోందన్నారు. వాటిని ప్రశ్నించే వైసిపి ఉన్నంతకాలం వారి ఆగడాలు ఎంతోకాలం సాగవన్నారు.వివిధ గ్రామాల వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవిని సన్మానిస్తున్న అమకతాడు వైసిపి కార్యకర్తలు

ఎమ్మెల్యే బీవీతో ఉన్న విరుపాక్షి రెడ్డి

ఎమ్మెల్యే బీవీని కలిసిన విరుపాక్షి రెడ్డి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మండలంలోని కడిమెట్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ ఛైర్మన్‌గా ఎన్నికైన కడిమెట్ల విరుపాక్షి రెడ్డి ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర రెడ్డిని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక బీవీ నివాసంలో ఆయనను సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. విరుపాక్షి రెడ్డి మాట్లాడుతూ... ఎమ్మిగనూరు అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే బీవీకి రుణపడి ఉంటామని తెలిపారు.

నారాయణలో 'చెస్ డే'

చెస్ ఆడుతున్న చిన్నారులు

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని నారాయణ పాఠశాలలో ఇంటర్నేషనల్ చెస్ డే నిర్వహించారు. శనివారం పాఠశాల ఎజిఎం రమేష్ కుమార్ అధ్యక్షతన ప్రిన్సిపల్ శ్రీలక్ష్మీ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు చెస్ పోటీలు నిర్వహించారు. పాఠశాల వైస్ ప్రిన్సిపల్ సదాశివ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కాలుష్యాన్ని నిర్మూలిద్దాం

ప్రజాశక్తి -క్రిష్ణగిరి

మండల కేంద్రమైన క్రిష్ణగిరిలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఎంపిడిఒ మోహన్ కుమార్ , తహశీల్దార్ నాగేంద్ర బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపిడిఒ మోహన్ కుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల వచ్చే కాలుష్యాన్ని నిర్మూలిద్దాం అన్నారు. దేశ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా మూడవ శనివారం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా అందమైన ఆహ్లాదకరమైన ఆరోగ్యకరమైన భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ భూతాన్ని అంతమొందించి ప్రకృతికి శాప విముక్తి ప్రసాదించాలని ఎంపిడిఒ మోహన్ కుమార్ తెలిపారు.

పత్తికొండ స్వచ్ఛ్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కెఇ.శ్యాంబాబు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి-పత్తికొండ

ఇంటి పరిసరాల చుట్టూ, బహిరంగ ప్రదేశాలలో చెత్తాచెదారం వేయకూడదని పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యామ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం పత్తికొండ పట్టణంలోని గాంధీనగర్‌లో స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కెఇ.శ్యామ్ కుమార్, టిడిపి నియోజకవర్గ అబ్జర్వర్ ఆదినారాయణ ప్రధాన రహదాల గుండా నాలుగు స్తంభాల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. హోటళ్ల వ్యాపారులకు ప్లాస్టిక్ వాడకుండా పేపర్ తో తయారైన బ్యాగులు వాడాలని సూచించారు. ప్లాస్టిక్ రహిత పత్తికొండను ఏర్పాటు చేయడమే కోసం ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ ఆర్‌డిఒ భరత్ నాయక్, సర్పంచి కొమ్ము దీపిక, ఎంపిడిఒ కవిత, డిప్యూటీ ఎంపిడిఒ నరసింహులు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివరెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

జి. పుల్లయ్య విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఈనెల 7 నుండి 16 వరకు అనంతపూర్‌లో జరిగిన ఇంటర్ గ్రూప్ తాల్ సైనిక్ పోటీలలో జి.పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాల ఇసిఇ విద్యార్థి బి.సుశాంత్, పాల్గొని ప్రతిభ కనబరిచారు. టెంట్ పిచ్చింగ్ అబ్స్టికల్ ట్రైనింగ్ లో తన నైపుణ్యాన్ని ప్రదర్శించి బంగారు పతకం సాధించడం పట్ల కళాశాల ఛైర్మన్ జివిఎం మోహన్ కుమార్ అభినందించారు.ఎన్‌సిసి వల్ల క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, దేశభక్తి సామాజిక బాధ్యత వంటి విలువలను పెంపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.శ్రీనివాసరావు, డీన్ అడ్మిన్ డాక్టర్ ఎం.గిరిధర్ కుమార్ డీన్ స్టూడెంట్ అఫైర్స్ జి.శశికుమార్ , ఎఎన్ఒ ఎన్‌సిసి,అసిస్టెంట్ ప్రొఫెసర్ మధు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి చెక్కు పంపిణీ

నిడ్జూరులో సుపరిపాలనలో తొలి అడుగు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు మండలం, నిడ్జూరు గ్రామంలో 'సుపరి పాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న మహబూబ్ బాషాకు రూ.43 వేల సిఎం సహాయనిధి చెక్కును అందజేశారు. ప్రజలతో మాట్లాడుతూ స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత ఏడాదిగా కూటమి ప్రభుత్వంలో ప్రజలు అందుకున్న సంక్షేమ పథకాల గురించి రానున్న రోజుల్లో అమలు చేయబోయే పథకాల గురించి ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి, విద్యార్థులతో సరదాగా ముచ్చటించారు. ఉపాధ్యాయులతో మాట్లాడి పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలపై సమాచారం తీసుకున్నారు. అనంతరం మిద్ది వ్యాధితో బాధపడుతున్న గ్రామ వాసి మహబూబ్ బాషాకు రూ.43 వేల సిఎం సహాయనిధి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు, కెడిసిసిబి చైర్మన్ కు, లబ్ధిదారుడు మెహబూబ్‌బాష కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, మామిదాలపాడు వ్యవసాయ సహకార సొసైటీ చైర్మన్ ప్రకాష్‌రెడ్డి, సచివాలయం అధికారులు, సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్‌సి , ఎస్‌టి అట్రాసిటీ కేసు విచారణ

ప్రజాశక్తి- సి బెళగల్

సిబెళగల్ మండలం గొల్లలదొడ్డిలో ఎస్‌సి, ఎస్‌టి అత్యాచారనిరోధక చట్టం కేసుపై డిఎస్‌పి బాబు ప్రసాద్ శనివారం విచారణ చేపట్టారు. సిబెళగల్ కు చెందిన మాల ముని, రాజు మొహర్రం పండుగ రోజున గొల్లలదొడ్డిలో వేడుకలకు వెళ్లారు. అక్కడ సిబెళగల్ కు చెందిన బోయ చిన్న మునెప్ప ఆయన అనుచరులు కొందరు ముని, రాజులపై కులం పేరుతో దూసించినట్లు కేసు నమోదు అయ్యింది. ఇందులో భాగంగా డి ఎస్‌పి విచారణ చేసి ఓ స్థలం పంచాయతీలో భాగంగా ఇరువురు మాట మాట పెరిగి కాస్త ఘర్షణకు దారి తీసినట్లు తెలిసిందన్నారు. సిబెళగల్ ఎస్ఐ పరమేష్ నాయక్ సమక్షంలో విచారణ నివేదికను తయారు చేసినట్లు డిఎస్‌పి పేర్కొన్నారు.

సమావేశంలో మాట్లాడుత్ను సిపిఐ జిల్లా కార్యదర్శి బి,గిడ్డయ్య

ఆగస్టు9నుంచి సిపిఐ 24వ జిల్లా మహాసభలు

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

ఆగస్టు 9 ,10 ,11 తేదీలలో కర్నూలులో సిపిఐ 24 వ జిల్లా మహాసభలో నిర్వహిస్తున్నామని, విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య కోరారు. శనివారం కర్నూల్ నగరంలో ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జన సేవా దళ్ క్యాంప్ కార్యక్రమం ప్రారంభ సందర్భంగా అరుణ ప్రతాక ఆవిష్కరణ కార్యక్రమనికి ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఆహ్వాన సంఘం అధ్యక్షులు కె. జగన్నాథం అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం బి.గిడ్డయ్య మాట్లాడుతూ ఒకప్పటి ఆంధ్ర రాష్ట్ర రాజధాని కర్నూల్ నగరంలో సిపిఐ 24వ మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మహాసభలు మొదటి రోజు వేలాది మందితో ర్యాలీ బహిరంగ సభ 10,11, తేదీల్లో పున్నమి హోటల్లో ప్రతినిధుల మహాసభ నిర్వహిస్తామని తెలిపారు.

కాల్వ బుగ్గ దేవాలయాన్ని అభివృద్ధి చేస్తాం

ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కాల్వ బుగ్గ దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. శనివారం ఓర్వకల్ మండలం కాల్వబుగ్గ రామేశ్వర దేవాలయంలో ఆలయ ప్రహరీగోడ నిర్మాణాన పనులకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డితో పాటు నంద్యాల టిడిపి జిల్లా అధ్యక్షుడు , టీటీడీ బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్ పనులను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే రోజుల్లో దేవాలయంలో అన్ని సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆలయ అభివృద్ధికి టీటీడీ నిధులను కూడా మంజూరు చేయిస్తానని మల్లెల రాజశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీనివాసులు హుసేనాపురం వాటర్‌షెడ్ కమిటీ చైర్మన్ చంద్ర, పెద్ద స్వామి టిడిపి నాయకులు పెరుగు పురుషోత్తం రెడ్డి,నాగిరెడ్డి, ఆలయ ఇఒ మద్దిలేటి, డిఇ నాగిరెడ్డి, స్థానిక గ్రామ నాయకులు కాటనేని నారాయణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.